అంగన్‌వాడీల ఆధునీకరణకు నివేదికలు సమర్పించాలి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీజ

వెంకటాపూర్/ములుగురూరల్, జూన్27: జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధునీకరణకు ప్ర భుత్వం నిధులను సమకూర్చనున్నదని, మౌలిక వసతులను మెరుగు పర్చేందుకు నివేదికలను సమర్పించాలని అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. గురువారం ములుగులో సంక్షేమ శాఖ అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. 10 అంగన్‌వాడీ కేంద్రాల ఆధునీకరణ, 100 కేంద్రాల్లో తాగునీటి సౌక ర్యం, 200 కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. చిన్నారులకు యూనిఫామ్‌లను కుట్టించేందుకు మహిళా స్వయం సహాయక కేంద్రాలను గుర్తించాలన్నారు. డీడబ్ల్యూవో స్వర్ణలతలెనినా, సీడీపీవోలు స్వాతి, శిరీష, మల్లీశ్వరి, హేమలత, ముత్తమ్మ పాల్గొన్నారు. వెంకటాపూర్ మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మంజూరు చేసిన అభివృ ద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాల ని అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. మండలంలోని జవహర్ నగర్ మోడల్ స్కూల్‌ను ఆమె తనిఖీ చేశారు.

పైవేటు పాఠశాలలపై డీఈవోకు ఫిర్యాదు

డీఈవోకు ఫిర్యాదు చేస్తున్న ఎన్‌హెచ్‌ఆర్సీ సభ్యులు

ములుగురూరల్, జూన్27: ప్రైవేటు పాఠశాలలు విద్యా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ సభ్యులు గురువారం డీఈవో పాణినికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ పాఠ శాలల్లో నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని అన్నారు. అదే విధంగా అగ్ని మాపక నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ఫైర్ ఆఫీసర్‌కు సైతం వినతిపత్రం అందించినట్లు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు ప్రవీణ్, రాష్ట్ర నాయకులు రాజు, మహేందర్, రామ్మూర్తి, ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

ములుగులో పర్యటించిన ఎన్‌హెచ్‌ఎం సభ్యులు

వైద్యాధికారులతో మాట్లాడుతున్న ఎన్‌హెచ్‌ఎం అధికారులు

ములుగురూరల్, జూన్27: జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా అమలవుతున్న కార్యక్రమాలను పరిశీలించేందుకు గురువారం సెంట్రల్ టీమ్ సభ్యులు డాక్టర్ అనురాధ, రీజినల్ డైరెక్టర్ డాక్టర్ పర్వీన్ సుల్తానా ములుగు జిల్లాలో పర్యటించారు. ములుగు ప్రభుత్వ దవాఖానలో రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించి వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. వారి వెంట దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పోరిక రవీందర్ నాయక్, ఇతర వైద్యాధికారులు ఉన్నారు.

జ్వాలా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బూట్లు పంపిణీ

మంగపేట, జూన్ 27 : మండలంలోని కోమటిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన 25 మంది విద్యార్థులకు గురువారం జ్వాలా చారిట బుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ గౌరవసల హాదారుడు నరేశ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువాలని ట్రస్ట్ సహకారం ఎప్పటికీ ఉంటుందన్నారు. కమలాపురం హైస్కూల్ హెడ్మాస్టర్ గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు వాటర్ బెల్ కార్యక్రమంపై వివరించారు. నీటి ఆవశ్యకత, శరీరం కోరినప్పుడు తప్పనిసరిగా నీరు తాగడంతో చేకూరే ప్రయోజనాలు వివరించి, జ్వాలా ట్రస్ట్ సేవలు కొనియాడారు. హెచ్‌ఎం సారయ్య, ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేశ్, ప్రధాన కార్యదర్శి రాకేశ్, తాడ్వాయి మండల కమిటీ మిడియా ఇన్‌చార్జి కార్తీక్, ఉపాధ్యాయులు మహేందర్, అశోక్, జ్యోత్స్న, జ్వాలా కార్యవర్గ సభ్యులు మనివర్మ, ఇంతియాజ్, ప్రవీణ్, సభ్యులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన గండ్ర

కేటీఆర్‌తో మాజీ ఎమ్మెల్యే గండ్ర, బీజీకేఎస్ నాయకులు

భూపాలపల్లి రూరల్, జూన్ 27: హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, టీబీజీకేఎస్ నాయకులు గురువారం కలిశారు. సింగరేణి గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర దివ్యాంగుల సంస్థ మాజీ చైర్మన్ వాసుదేవారెడ్డి, టీబీజీకేఎస్ నాయకులు మిర్యాల రాజిరెడ్డి, బడితల సమ్మ య్య, నలవెల్లి సదానందం, రత్నం అవినాశ్, నరేశ్ పాల్గొన్నారు.

డీడబ్ల్యూవోగా బాధ్యతలు స్వీకరించిన అవంతి

కృష్ణ కాలనీ, జూన్ 27: భూపాలపల్లి జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారిగా సీహెచ్ అవంతి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన నాగేశ్వరరావు బదిలీపై వెళ్లగా, సీడీపీవోగా పనిచేస్తున్న అవంతిని జిల్లా సంక్షేమ శాఖ అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, MASHUQ RABBANI SOHAIL MOHAMMED (New Name) previously called MOHAMMED M R SOHAIL (Old Name) and Residing at H.No. 16-1-846, SRR Thota, Kareemabad, Warangal Dist. T.S., India Solemnly declare.
NTW-000

CHANGE OF NAME

I, SHAMSHUDDIN SULTAN ALI DHANANI, R/o. 8-9-183, Polavari Street, Sadashiva Nilayam, Warangal, Telangana. Changed My Name as SHAMSHUDDIN DHANANI.
NT-328263

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారిం చుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

భర్తే భార్యను చంపాడు

ఫకీర్‌గడ్డ హత్య కేసులో నేరాన్ని ఒప్పుకున్న నిందితుడు

భూపాలపల్లి రూరల్, జూన్ 27: భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫకీర్‌గడ్డ ఏరియాలో మంగళవారం జరిగిన మహిళ(సుమత) హత్య కేసులో నిందితుడైన భర్త హతీరాంను పోలీసులు అరెస్టు చేసినట్లు సీఐ నరేశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భార్యను చంపి, ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు హత్యచేసి బంగారాన్ని ఎత్తుకెళ్లారని కట్టు కథ అల్లి తప్పించుకునేలా యత్నం చేయగా, పోలీసులు జరిపిన విచారణలో హతీరామే హత్య చేసినట్లు తేలిందని తెలిపారు. బంగారాన్ని హతీ రాం ఇంటి బాత్రూం పక్కన గోతి తీసి దాచిపెట్టాడని, పోలీసుల వి చారణలో నేరం ఒప్పుకున్నందున రి మాండ్‌కు తరలించామని సీఐ పేర్కొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి

నిషేధిత సరుకులు విక్రయిస్తే చర్యలు

డీఎస్పీరామ్మోహన్‌రెడ్డి

మహదేవపూర్,జూన్ 28: నిషేధిత గంజాయి, గుడుంబా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో ఎస్సై పవన్ కుమార్, సీఆర్పీఎఫ్, పోలీసు సిబ్బందితో కలిసి వాహన తనిఖీ చేపట్టారు. ఈవ్‌టీజింగ్, అతివేగం, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా

- పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరుస్తాం
- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపడుతాం
- కలెక్టర్ రాహుల్ శర్మ

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, జూన్ 27: జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మీడియాతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేస్తానని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను బలోపేతం చేసి పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరు స్తానని అన్నారు. ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం పెంపొందిస్తానని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపడుతానని అన్నారు. వర్షాకాలంలో ముంపు ప్రాంతాలను గుర్తించి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా తమకు కేటాయించిన స్థలాల్లో ఇండ్లు నిర్మించుకునేందుకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని, ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని, అర్హులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డీపీఆర్వో శ్రీనివాస్, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్‌లో ప్రజావాణి నిర్వహించాలి

అనంతరం ధరణి, మీ సేవదరఖాస్తులు, తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణ, వరద సహాయక చర్యలపై రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, రిజిస్ట్రేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించాలని, భూ సమస్యలకు ధరణిలో ఏ మాడ్యూల్‌లో దరఖాస్తు చేసుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం ఉపాధి హామీ పథకం పనులు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫారాలు, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టి మౌలిక సదుపాయాల కల్పన పనుల పురోగతి, మిషన్ భగీరథ సర్వే, మహిళా శక్తి, తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, విద్య, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, ఎపీవోలు, ఏపీఎంలు, ఈసీలు, టీఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, ఉపాధిహామీ కూలీలకు సరైన పనిదినాలు కల్పించాలని అన్నారు. జూలై 1 నుండి వనమహోత్సవం కార్యక్రమం ప్రారంభం కానున్నందున మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీపీవో నారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మ ల, డీఈవో రాంకుమార్, పంచాయతీరాజ్ ఈఈలు, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ రాణీబాయి

అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

మహదేవపూర్, జూన్ 28 : అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని ఎంపీపీ రాణీబాయి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఆయా శాఖల పనితీరు, ప్రజా సమస్యలు, పలు అంశాలపై చర్చించి తీర్మానించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఎంపీపీ అధికారులకు సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవో, మండల ప్రత్యేక అధికారి వీర భద్రం, జడ్పీటీసీ గుడాల అరుణ, ఎంపీటీసీలు ఆకుతోట సుధాకర్, మంచినీళ్ల దుర్గయ్య, చల్లా రమాదేవి, బీసుల జయశ్రీ, తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపీవో ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వినయ్, పంచాయతీరాజ్ ఏఈ రవీందర్, ఏపీఎం రవీందర్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఐదు పశువులు మృతి

మల్హర్, జూన్ 27 : మండలంలో విద్యుదాఘాతంతో ఏడు పశువులు మృతి చెందాయి. ఎడ్లపల్లి గ్రామ శివారులో కొండంపేట గ్రామానికి చెందిన తెప్పల మధుసూదన్ చెందిన నాలుగు జెన్సీ ఆవులు, ఒక ఎద్దు గురువారం మృతి చెందాయి. వాటి విలువ రూ. 5 లక్షలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

ఎన్టీపీసీని సింగరేణికి ఇవ్వొద్దని వినతి

గణపురం, జూన్ 27: రామగుండం థర్మల్ పవర్ స్టేషన్‌ను సింగరేణి సంస్థకు ఇవ్వొద్దని కేటీపీపీ ఉద్యోగులు, ఇంజినీర్లు గురువారం జెన్‌కో సీఈ సిద్ధయ్యకు వినతిపత్రం అందించారు. ప్లాంట్ పాత బడడం వల్ల మూసివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఇటీవల మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తం కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బ్యాదం ఆ స్థలంలో సింగరేణి సూపర్ పవర్ థర్మల్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ మంత్రి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ప్రకటించారు. రామగుండం ప్లాంట్ స్థలాన్ని అలాగే ఉంచి జెన్‌కో సంస్థ ద్వారానే థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులివ్వాలని కేటీపీపీ ఉద్యోగులు, ఇంజినీర్లు కోరారు.

మత్తడిపై ఉన్న జాలీలు తొలగించిన అధికారులు

చెరువుపై ఏర్పాటు చేసిన వలల తొలగింపు

'నమస్తే తెలంగాణ'కు స్పందన

గణపురం, జూన్ 27: మండలంలోని బుద్ధారం పంచాయతీ పరిధిలోని వంగపల్లి వాణి చెరువు మత్తడిపై చేపలు పెంచే కాంట్రాక్టర్లు బలమైన ఇనుప జాలీలు, వలలను ఏర్పాటు చేయగా, గురువారం అధికారులు తొలగించారు. బుధవారం నమస్తే తెలంగాణ టాబ్లాయిడ్‌లో ప్రచురితమైన కథనానికి ఇరిగేషన్ డీఈ బసవ ప్రసాద్ స్పందించారు.

పనుల్లో వేగం పెంచాలి

- ములుగు కలెక్టర్ దివాకర
- పాలంపేటలో ప్రసాద్ స్కీం పనుల పరిశీలన

వెంకటాపూర్, జూన్ 27: ఇంటర్ ప్రిటేషన్ సెంటర్ పనుల్లో వేగం పెంచాలని ములుగు కలెక్టర్ దివాకర అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని పాలంపేట గ్రామంలో ప్రసాద్ స్కీంలో మంజూరైన ఇంటర్ ప్రిటేషన్ సెంటర్ నిర్మాణ పనులు, రామప్ప దేవాలయ తూర్పు రోడ్డు, రామప్ప రిజర్వాయర్, ప్రధాన కాల్వ, బండ్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను త్వరితగతిన నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాలన్నారు. రామప్ప దేవాలయం తూర్పు ద్వారం ఎదురుగా రూ. 61.99 కోట్లతో గ్లాస్ వర్క్‌తో కూడిన ఫుడ్ కోర్ట్ అలం కారాలతో కూడిన సావనీర్ స్టాల్స్, టాయిలెట్ బ్లాక్, సెక్యూరిటీ క్యాబిన్, కాంపౌండ్ వాల్, గేట్లు, ఫౌంటేన్ నిర్మాణం, వంపు సంప్ నిర్మాణం

మత్తడి ప్రదేశాలను పరిశీలిస్తున్న కలెక్టర్ దివాకర

పనుల్లో వేగం పెంచాలని టూరిజం శాఖ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం రామప్ప సరస్సును సందర్శించి, నీటి నిల్వ సామర్థ్యం, ఆయకట్టు తదితర అంశాలను అడి గి తెలుసుకున్నారు. సరస్సు మత్తడి పరిశీలించి వరదల నేపథ్యంలో అధిక వరదలను ఎలా నియంత్రించాలో అనే అంశాలను పరిగణనలోకి తీసుకొని వాటి ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. మండల ప్రత్యేకాధికారి శ్రీపతి, ఇరిగేషన్ డీఈ రవీందర్‌రెడ్డి, టూరిజం కార్పొరేషన్ డీఈ రామకృష్ణ, ఏఈ విజయ్‌కుమార్, తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలి

ములుగురూరల్: ములుగు జిల్లాలోని చారిత్రక, అట వీ ప్రాంతాలను పర్యాటకుల కోసం టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలని కలెక్టర్ టీఎస్. దివాకర అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. గట్టమ్మ, రామప్ప దేవాలయంతో పాటు లక్నవరం సరస్సు, బ్లాక్‌బెర్రి ఐలాండ్, బొగత జలపాతం, మల్లూరు దేవాలయం, కిన్నెరసాని పాయింట్ వంటి ప్రాంతాలతో పాటు ట్రెక్కింగ్‌కు అవకాశం ఉన్న పర్యాటక స్థలాలను గుర్తించి రూట్ మ్యాప్ తయారు చేయాలని సూచించారు. అధికారులు సమన్వయంతో, నూతన ఆలోచనలతో 15రోజుల్లో ప్రణాళికలు సిద్ధం చేసి అందించాలని ఆదేశించారు. సమావేశంలో డీఎఫ్‌వో రాహుల్ కిషన్‌జాదవ్, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధికి పాటుపడాలి

ములుగు జిల్లా సమగ్రాభి వృద్ధి కోసం అధికారులు కృషి చేయాలని కలెక్ట ర్ టీఎస్ దివాకర అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో వెంకటాపూర్, గోవిందరావుపేట మండలాల అధికారులతో అదనపు కలెక్టర్ శ్రీ జతో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రతి గ్రా మంలో స్థానిక వనరులు, సమస్యలు, జీవనో పాధి కల్పించేందుకు ఉన్న అవకాశాలపై సమగ్రంగా సర్వే నిర్వహించాలన్నారు. స్పెషలా ఫీసర్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

మావోయిస్టులకు ఆశ్రయం ఇవ్వొద్దు

పిల్లలకు బిస్కెట్ పాకెట్లు పంచుతున్న ఎస్పీ

మంగపేట, జూన్ 27 : మావోయిస్టులకు ఆశ్రయం ఇవ్వొద్దు ములుగు ఎస్పీ శబరీష్ సూచించారు. మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలోని తిమ్మాపురం సమీప ముసలమ్మ గుట్ట గొత్తికోయ గూడాన్ని గురువారం ఆయన సందర్శించారు. గొత్తికోయలతో మాట్లాడుతూ వారి జీవన విధానం, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మావోయిస్టులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజలను మభ్యపెట్టి వారికి అనుకూలంగా ఉప యోగించుకుంటున్నారన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులు, అనుమానాస్పదంగా గూడాల వైపునకు వస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. గూడెంలో తాగునీరు, దోమల సమస్య తీవ్రంగా ఉందని ఎస్పీ దృష్టికి తీసుకురాగా, తాగునీటి సమస్య తీర్చేదిశగా చర్యలు చేపడుతామన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం గొత్తికోయల పిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్లు, అరటి పండ్లుపంచారు. ఎస్పీతో ఏటూరునాగారం ఏఎస్పీ మహేశ్ గితే బాబాసాహెబ్, ములుగు డీఎస్పీ రవీందర్, ఏటూరునాగారం సీఐ శ్రీనివాస్, మంగపేట, ఎస్సైలు టీవీఆర్ సూరి, తాజొద్దీన్ ఉన్నారు.

నేటి నుంచి అమర వీరుల సంస్మరణ వారోత్సవాలు

ఏటూరునాగారం, జూన్ 27 : ఈనెల 28 నుంచి జూలై 3 వరకు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహించేందుకు మావోయిస్టు పార్టీ సిద్ధమైంది. ఏటా మావోయిస్టులు వారం రోజులపాటు తమ అమర వీరులను స్మరిస్తూ వారోత్సవా లను నేటి నుంచి నిర్వహించనున్నది. ఆయా ప్రాంతాల్లో పోలీసులు అప్రమ త్తంగా కాగా, అమరులవీరులకు నివాళులర్పించేందుకు మావోయిస్టులు తమకు పట్టున్న ప్రాంతంలో ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఉద్యమంలో అసువులు బాసిన చారుమజుందార్, కన్హయ్ చటర్జీ, సాగర్, మణిరాం,లక్ష్మణ్, శంకర్, మాడవి చిత్రు, జోగన్న, వినయ్, పాలి, రాజు, వర్గేష్, మంగుల ఆశయ సాధనను కొనసాగించాలంటూ ఏటూరునాగారం–మహదేవపూర్ ఏరియా కమిటీ పిలుపునిస్తూ పలు చోట్ల వాల్‌పోస్టర్లను విడుదల చేసినట్లు సమాచారం.

ఓవర్ లోడ్ ఇసుక లారీలపై చర్యలు

మంగపేట, జూన్27: ఓవర్ లోడ్‌తో తిరుగుతున్న ఇసుక లారీలపై చర్యలుంటాయని ఎస్సై టీవీఆర్ సూరి హెచ్చరించారు. ఈ లారీల వల్ల రోడ్డు ధ్వంసమవడంతోపాటు, ప్రజలు, ఇతర వాహ నదారులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మెయిన్ రోడ్డుపై తనిఖీలు జరుపుతున్నామన్నారు. ఇప్పటి వరకు 15 కేసుల్లో 25 ఓవర్‌లోడ్ లారీలను సీజ్ చేసి మైనింగ్ శాఖకు అప్పగించా మన్నారు.

నర్సింహసాగర్ గ్రామానికి రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలి

మంగపేట, జూన్ 27 : మండలంలోని నర్సింహాసాగర్ గ్రామానికి రెగ్యుల ర్ పంచాయతీ కార్యదర్శిని నియమించాలని ఆ గ్రామస్తులు గురువారం ఎంపీడీవో కృష్ణప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. నాలుగు నెలల క్రితం ఇక్కడి కార్యదర్శి బదిలీ కాగా, పూరేడుపల్లి కార్యదర్శికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారని, దీంతో గ్రామంలో పరిపాలనా పరమైన పలు సమస్యలు పేరుకుపోయాయని వినతిపత్రంలో తెలిపారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ కోసం తీసిన గుంతలో పడి పశువులు మృతి చెందుతున్నాయని, రోడ్డుకు ఇరువైపులా గడ్డి, పిచ్చి చెట్లు పెరగడంతో పాటు, సైడ్ డ్రైన్‌లు శుభ్రం చేయడం లేదని, బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదని వినతిపత్రంలో వివరించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సాంబయ్య, నవీన్, మధుసూదన్ ఉన్నారు.

33 మందిపై అరెస్టు వారెంట్

భూపాలపల్లి రూరల్/గణపురం, జూన్ 27: చిట్యాల సర్కిల్ పరిధిలోని చిట్యాల, రే గొండ, మొగుళ్లపల్లి, టేకుమట్ల, గణపురం పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ కేసుల్లో కోర్టులో వాయిదాలకు హాజరు కాని 33 మందిపై అరెస్టు వారెంట్ జారీ చేసినట్లు సీఐ మల్లేశ్ యాదవ్ తెలిపారు. మెజిస్ట్రేట్ రాంచంద్రా రావు ఉత్తర్వుల మేరకు నిందులను జైలుకు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ డ్రైవ్‌లో పాల్గొన్న ఎస్సైలు శ్రావణ్ కుమార్, సాంబమూర్తి, రవి కుమార్, అశోక్, ప్రసాద్, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

బస్టాండ్ నిర్మాణ స్థలి సర్వే

ములుగురూరల్, జూన్27: ములుగు జిల్లా కేంద్రంలో నిర్మించే మోడల్ బస్టాండ్ కోసం ఆర్టీసీ అధికారులు గురువారం సర్వే చేపట్టారు. ప్రస్తుతం ఉన్న బస్టాండ్‌తో పాటు పక్క నే ఉన్న పాలకేంద్రం, పరిశ్రమల శాఖ స్థలం, అంగన్‌వాడీ సెంటర్‌తో పాటు చుట్టు పక్కల స్థలాన్ని జీపీఎస్ పరికరం ద్వారా సర్వే నిర్వహించారు. ఆర్టీసీ ఏఈ అనిల్, కంట్రోలర్ బైకాని మోహన్, అధికారులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

ములుగురూరల్, జూన్27: ములుగు లయన్స్‌క్లబ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మేర్గు రమేశ్, ప్రధాన కార్యదర్శిగా చుంచు రమేశ్, కోశాధికారిగా ఎస్. రవీందర్‌రెడ్డిని లయన్స్‌క్లబ్ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా 320ఎఫ్ క్లబ్ జిల్లా గవర్నర్ వెంకటేశ్వర్‌రావు నూతన కమిటీతో ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు డాక్టర్ రఘు, సభ్యులు చంద్రశేఖర్‌ఆర్యా, యాదిరెడ్డి, హబీబ్‌ఖాన్, సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్, భాస్కర్‌రెడ్డి, ములుగు సభ్యులు పాల్గొన్నారు.

రెండు ఆటోలు ఢీకొని ఒకరికి గాయాలు

వెంకటాపురం(నూగూరు), జూన్27: మండల పరిధిలోని నూగూరు గ్రామ సమీ పం లోని వెడుల్ల చెరువు సమీపంలో గురువారం ఎదురుఎదురుగా రెండు ఆటోలు ఢీకొని ఒకరికి గాయాలయ్యాయి. రామచంద్రాపురం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ సంపత్ తలకు గాయాలు కావడంతో ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స నిర్వహించారు.

మండల సభను బహిష్కరించిన ఎంపీటీసీలు

వెంకటాపూర్, జూన్ 27: అధికారులు హాజరు కాలేదని ఎంపీటీసీ సభ్యులు మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బుర్ర రజిత అధ్యక్షతన మండల సభ నిర్వహించారు. సభకు 25 శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉండగా కేవలం 8 మందే హాజరయ్యారు. దీంతో ఎంపీటీసీలు సభ నుంచి వెళ్లిపోయారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజు, జడ్పీటీసీ గై రుద్రమదేవి, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

గైర్హాజరైన ఉద్యోగులకు కౌన్సెలింగ్

గణపురం, జూన్ 27: సింగరేణి 8 ఇంక్లైన్‌లో గైర్హాజరవుతున్న ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులకు గురువారం గని మేనేజర్ భాను ప్రసాద్, రాంబాబు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్యూటీలు సక్రమంగా చేసుకున్నట్లయితే మీ కుటుంబానికి ఆర్థికంగా దోహద పడుతుందని, అలాగే కంపెనీకి లాభాలు కూడా వస్తాయన్నారు. మీరు విధులకు గైర్హాజరు కావడం వల్ల ఉద్యోగం నుంచి డిస్మ